FRANKLIN TEMPLETON

## మదుపుదారులకు మా ప్రెసిడెంట్ నుంచి లేఖ

**విషయం: మా ఫండ్స్ గురించి మీడియా కథనాలపై వివరణ**

ప్రియమైన ఇన్వెస్టర్,
ఉద్దేశం మంచిదే అయినప్పటికీ, తప్పుడు రిపోర్టింగ్ ఆధారంగా వివిధ మీడియా చానల్స్ లో వచ్చిన కథనాలు కలిగించిన కొన్ని తక్షణ ఆందోళనలను దూరం చేసేందుకు ఈ రోజున నేను వ్యక్తిగతంగా మీకు ఈ లేఖ రాస్తున్నాను. అంశాలవారీగా నేను మీకు వివరణ ఇస్తాను:

1. **మీడియాలో వచ్చిన కథనం: స్కీమ్ లను వైండింగ్ అప్ చేయడం అంటే నేను నా డబ్బును కో ల్పోయినట్లు**

**వాస్తవం:** అది  వాస్తవం కాదు.  ఎంతో కష్టమైన ఈ నిర్ణయం తీసుకోవడానికి గల కారణాలు, అం దుకు దారి తీ సిన పరిస్థితుల గురించి మేము తెలియజేశాం. మా ఇన్వెస్టర్లకు విలువను కాపాడేం దుకు మాత్రమే ఈ నిర్ణయం తీసుకోబడింది. మార్కెట్ పరిస్థితులకు లోబడి ఆయా స్కీమ్ లు పోర్ట్ ఫోలియో హోల్డింగ్స్ ను లిక్విడేట్ చేస్తాయి. కూపన్ పేమెంట్స్ మరియు షెడ్యూల్డ్ మెచ్యూరిటీ లను పొందుతాయి. సెబీ (మ్యూచువల్ ఫండ్) రెగ్యులేషన్స్ 1996 41(2)(b) నిబంధనకు అనుగుణంగా సాధ్యమైనంత త్వరగా మదుపుదారులకు డబ్బు తిరిగి ఇవ్వడాన్ని ట్రస్టీలు ప్రారంభించ నున్నారు.

2. **మీడియాలో వచ్చిన కథనం: ఆ స్కీమ్ లు రిస్కీ, అన్ రేటెడ్ పేపర్స్ లో ఇన్వెస్ట్ చేశాయి**

**వాస్తవం:** స్కీమ్స్ AAA మొదలుకొని A రేటెడ్ పేపర్స్ దాకా క్రెడిట్ రేటింగ్  స్పెక్ట్రమ్ లో ఇన్వెస్ట్ మెంట్ గ్రేడ్  పేపర్స్ లో ఇన్వెస్ట్ చేసేందుకు ఒక నిలకడతో కూడిన ఇన్వెస్ట్ మెంట్ వ్యూహాన్ని అనుసరిస్తాయి. ఇటీవలి కాలం దాకా ఈ వ్యూహం ఆయా స్కీమ్ లకు మరియు ఇన్వెస్టర్లకు మంచి ఫలితాలనే అందించింది. క్రెడిట్ మార్కెట్ లకు ఎంతో సమస్యాత్మకంగా ఉండిన గత 6 నెలల కాలం లోనూ ఈ స్కీమ్ లు గణనీయ క్యాష్ ఫ్లో లను జనరేట్ చేయగలిగాయి. ఉదాహర ణకు ఈ స్కీమ్ లు పోర్ట్ ఫోలియో హోల్డింగ్స్ నుంచి గణనీయ క్యాష్ ను జనరేట్ చేయ గలిగాయి, వాటిలో అధిక భాగం AA మరియు అంతకు దిగువ రేటెడ్ పేపర్స్.

3. **మీడియాలో వచ్చిన కథనం: లిక్విడిటీ సమస్య కోవిడ్-19 మహమ్మారికి సంబంధించింది కాదు**

**వాస్తవం:** క్రెడిట్ రేటింగ్ స్పెక్ట్రమ్ అంతటా ఇన్వెస్ట్ చేయడం అనే నిలకడతో కూడిన వ్యూహాన్ని ఈ స్కీమ్ లు అమలు చేశాయి. ఏళ్లుగా అలా చేస్తున్నాయి. ఇప్పటికే ఎన్నో మార్కెట్ వలయాలు పూర్తయ్యాయి. ఈ మార్కెట్ సైకిల్స్ లో ఈ స్కీమ్ లు మేనేజ్ చేసుకోగలిగాయి మరియు రోజు వారీ లిక్విడిటీని అందించాయి. ఈ స్కీమ్ లలో అనేకం 10 ఏళ్ళకు పైగా ఇలాంటి వ్యూహం తోనే కొనసాగాయి. రిస్క్ స్థాయి, తగ్గించబడిన పరిమాణాలు, కార్పొ రెట్ బాండ్స్ కు సంబంధించి ద్రవ్య లభ్యత లేకపోవడం అనేది మరింతగా మార్కెట్ కు సంబంధించిన అంశమైన ప్పటికీ ప్రస్తుత కోవిడ్ -19 మహమ్మారి తీవ్రస్థాయిలో మార్కెట్ అస్తవ్యస్తం

చేసింది. మరీ ముఖ్యంగా ఈ స్కీమ్ లు కలిగి ఉన్నఇన్వెస్ట్ మెంట్ రకాలకు సంబంధించి. రోజువారీ రిడెంప్షన్స్ ను అందుకోవడంలో ఈ స్కీమ్ ల అశక్తత అనేది కోవిడ్ -19 మహమ్మారి చే సృష్టించబడిన మార్కెట్ పరిస్థితి కారణంగా, అదే విధంగా పొడిగించబడి న లాక్ డౌన్ కారణంగా చోటు చేసుకున్న ప్రత్యక్ష ఫలితం.

**4. మీడియాలో వచ్చిన కథనం: పొడిగించబడిన కొంతకాలం దాకా ఈ స్కీమ్ లు ఇన్వెస్టర్లకు డబ్బులు చెల్లించలేక పోవచ్చు**

**వాస్తవం:** ప్రతీ స్కీమ్ కూడా తనదైన మెచ్యూరిటీ వ్యవధిని కలిగిఉంటుంది. సాధారణంగా స్వల్ప వ్యవధి స్కీమ్స్ ఇన్వెస్టర్లకు వేగంగా డబ్బులు తిరిగి ఇవ్వగలుగుతాయి. ఈ స్కీమ్ లు క్రమం తప్పకుండా కూపన్ పేమెంట్స్ మ రియు మెచ్యూరిటీలు పొందుతుంటాయి. దీనికి అదనంగా ఈ స్కీమ్ లు ఏ విధమైన ఒత్తిళ్ల విక్రయాలు లేకుండా పోర్ట్ ఫోలియో లోని అసెట్స్ ను మానిటైజ్ చేసేందుకు గల అన్ని అవకాశాలను అన్వేషిస్తాయి. తద్వారా అది ఇన్వెస్టర్ల డబ్బులను సాధ్యమైనంత తొందరగా తిరిగి చెల్లించగలుగుతుంది. సెక్యూరిటీల మెచ్యూరిటీ తేదీల కన్నా ముందే ఈ డబ్బులను తిరిగి చెల్లించడం అనేది స్కీమ్ ల ప్రయాణం తీరుగా ఉంటుంది.

**5. మీడియాలో వచ్చిన కథనం: ఇతర ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ స్కీమ్ ల నుంచి డబ్బులను తిరిగి చెల్లి స్తున్నాం, ఎందుకంటే వాటిని కూడా నిలిపివేసే అవకాశం ఉంది**

**వాస్తవం:** ప్రతిఫలాలు అందించేందుకు చేపట్టిన ఆరు స్కీమ్ లను నిలిపివేయడం అనేది ఎంతో కష్టంగా మరియు ఇన్వెస్టర్ల ప్రయోజనాలను కాపాడేందుకు మాత్రమే తీసుకున్న నిర్ణయం. అనుకోని పరిస్థితుల్లో మాత్రమే తీసుకున్న నిర్ణయం. మా ఇన్వెస్టర్ల ద్రవ్యలభ్యతను ఇది ప్రభావితం చేస్తుందని మేము గుర్తించాం. కానీ మా యూనిట్ దా రుల విలువను కాపాడేందుకు ఆ చర్య తీసుకోవడం తప్పనిసరైంది.

సబ్ స్క్రిప్షన్ కు మరియు రిడెంప్షన్ కు వీలు కల్పిస్తున్న మా ఇతర ఫిక్స్ డ్ ఇన్ కమ్ స్కీమ్ లు ప్రాథమికంగా ప్రభుత్వ సెక్యూరిటీలు, AAA రేటెడ్ బాండ్స్ లేదా ఇతర నగదు మరియు నగదు ఈక్విలెంట్స్ వంటి హైలీ లిక్విడ్ సెక్యూరిటీస్ లో ఇన్వెస్ట్ చేశాయి. ఈ పోర్ట్ ఫోలియోలు రిడెంప్షన్స్ కు అవసరమైన లిక్విడిటీని సాధించేందుకు అవసరమైన శక్తిసామర్థ్యాలను కలిగిఉన్నాయి. మేము స్వీకరించేందుకు అవకాశం గల రిడెంప్షన్ లకు సరిపడా మేము ఇప్పటికే గణనీయ మొత్తం ద్రవ్యలభ్యతను జనరేట్ చేశాం.

మా ఈక్విటీ స్కీమ్ లు ఏ విధంగానూ ప్రభావితం కావు మరియు చెన్నై లోని మా అనుభవజ్ఞులైన మరియు నైపుణ్యవంతమైన జట్టు తమ ఇన్వెస్ట్ మెంట్ మాండేట్, ఫండ్ మేనేజ్ మెంట్ తాత్వికతకు అనుగుణంగా వాటిని నిర్వహించడం కొనసాగుతుంది.

**6. మీడియాలో వచ్చిన కథనం: ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ భారతదేశంలో తన కార్యకలాపాలను నిలిపివేయనుంది**

**వాస్తవం:** ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ భారతదేశంలో ఎప్పటినుంచో, ఎంతో ఓపికతో కొనసాగుతున్న ఇన్వెస్టర్. 25కు ఏళ్ళకు పైగా చరిత్రలో మేము భారతదేశంలో దీర్ఘకాలిక కార్యకలాపాలను నిర్మించుకునేందుకు పని చేశాం. అంతర్జాతీయంగా మా మొత్తం సిబ్బందిలో 33 % మంది భారత్ కేంద్రంగా పని చేయడం మా కట్టుబాటుకు నిదర్శనంగా నిలుస్తోంది. మా గ్లోబల్ సీఈఓ జెన్నీ జాన్సన్ చెప్పినట్లుగా భారతదేశం పట్ల ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ కట్టుబాటు చెక్కుచెదరదు. దృఢంగా ఉంటుంది. నిలిపివేయబడిన స్కీమ్ లలోని డబ్బులను తిరిగి చెల్లించేందుకు మేము చేయగలిగిం దంతా చేసేందుకు మేము కట్టుబడి ఉన్నాం.మా బ్రాండ్ పై విశ్వాసాన్ని తిరిగి సాధిస్తాం.

ఓ విభాగంలోని మా స్కీమ్ లలో ఆరింటిని నిలిపివేయడం అనేది అసాధారణ కష్టతర నిర్ణయం. ప్రస్తుత అనిశ్చిత వాతావరణంలో మా ఇన్వెస్టర్లకు విలువను అందించేందుకు వీలు కల్పించేది అది ఒక్కటే. అందుకే ఆ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చింది.

నిలిపివేయబడిన వాటిలో లేదంటే సబ్ స్క్రిప్షన్ కు మరియు రిడెంప్షన్ కు వీలు కల్పిస్తున్న మా ఇతర స్కీమ్ ల లో ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ తో మీ ఇన్వెస్ట్ మెంట్స్ కు సంబంధించి ఈ లేఖ మీకు కొంత ఉపశమనాన్ని అందిస్తుందని నేను భావిస్తున్నాను.
మీకు క్రమం తప్పకుండా అప్ డేట్స్ అందించేందుకు మరియు మీ అత్యవసర మరియు ముఖ్యమైన ప్రశ్నలకు సమాధానం ఇచ్చేందుకు మేము కట్టుబడి ఉన్నాం.
మీకు అవసరమైన మరింత సహాయం కోసం మా డెడికేటెడ్ హెల్ప్ లైన్ ను 1-800-258-4255 లో లేదా 1-800-425-4255 లో ఉదయం 8 గంటల నుంచి రాత్రి 9 గంటల మధ్యకాలంలో సోమవారం నుంచి శనివారం దాకా సంప్రదించవచ్చు. లేదా మీరు మాకు service@franklintempleton.com కు మెయిల్ చేయవచ్చు. మీతో మాట్లాడడం మాకెంతో ఆనందదాకయం.
ధన్యవాదాలు

మీ విధేయుడు
**సంజయ్ సప్రే**
**ప్రెసిడెంట్**
**ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ అసెట్ మేనేజ్ మెంట్ (ఇండియా) ప్రై.లి.**

---

**అస్వీకరణ**
ఈ సమాచారంలోని విషయం ప్రతీ ఒక్క వస్తు సంగతికి సంబంధించి సంపూర్ణ ప్రాతినిధ్యం వహించదు మరియు ఇది సమాచారం తెలియజేసే నిమిత్తం మాత్ర మే. ఈ కమ్యూనికేషన్ లోని ప్రకటనలు / అభిప్రాయాలు / సిఫారసులలో "ఉండొచ్చు", "భావిస్తున్నాం", "బహుశా", "విశ్వసిస్తున్నాం" మరియు అదే విధమైన వ్యక్తీకరణలతో ఉండే పదాలు లేదా పదబంధాలు అన్నీ కూడా 'ఫార్వర్డ్ – లుకింగ్ స్టేట్ మెంట్స్'. (అంచనాలు, సాధ్యపడే అవకాశాలకు సంబంధించిన అంశాలు మాత్రమే). మా అంచనాలతో ముడిపడిన రిస్క్ లేదా అనిశ్చితిలు కారణంగా, అవి మాత్రమే గాకుండా సేవలు మరియు / లేదా పెట్టుబడులపై ప్రభావం కల్పించే అంశాలైన మార్కెట్ రిస్క్ కు ఎక్స్ పోజ్ కావడం, భారతదేశంలో మరియు అంతర్జాతీయంగా వివిధ దేశాల్లో సాధారణ ఆర్థిక మరియు రాజకీయ పరి స్థితుల కారణంగా వాస్తవ ఫలితాలు ఈ ఫార్వర్డ్ లుకింగ్ స్టేట్ మెంట్స్ లో సూచించిన దానికి భిన్నంగా కూడా ఉండవచ్చు. ఈ సమాచారం తేదీ తరువాత ఈ సెక్యూరిటీను ప్రభావితం చేసే విధంగా మార్పులు చోటు చేసుకునే అవకాశం కూడా ఉంది. ఈ స్కీమ్ లలో పెట్టుబడులకు సంబంధించి ఏఎంసీ, ట్రస్టీ, వారి అసోసియేట్స్, ఆఫీసర్లు లేదా సిబ్బంది లేదా హోల్డింగ్ కంపెనీలు ఏవీ కూడా ఈ పెట్టుబడులపై ఏ విధమైన ప్రతిఫలం లేదా ఇన్వెస్ట్ మెంట్స్ పై ఆదాయంపై హామీ ఇవ్వవు. పెట్టుబడికి సంబంధించి ఏదైనా నిర్ణయం తీసుకునేందుకు గాను దయచేసి స్కీమ్ ఇన్ఫర్మేషన్ డాక్యుమెంట్ ను జాగ్రత్తగా చదవండి మరియు మరిన్ని వివరాల కోసం మా website http://www.franklintempletonindia.com ను సందర్శించగలరు.

**మ్యూచ్ వల్ ఫండ్ పెట్టుబడులు మార్కెట్ రిస్క్ లకు లోబడి ఉంటాయి, స్కీమ్ కు సంబంధించిన పత్రాలన్నింటినీ జాగ్రత్తగా చదవండి**